37. ఒక పనిని తప్పక చేయాలని సూచించే వాక్యం
1) అనుమత్యర్థక వాక్యం 2) విధ్యర్థక వాక్యం
3) నిశ్చయార్థక వాక్యం 4) నిషేధార్థక వాక్యం

38. క్రింది వాటిలో భిన్నమైనది?
1) చంద్రుడు-చందురుడు 2) సముద్రం - సాగరం
3) పద్యం- పద్దెం 4) యోధుడు - జోదుడు

39. పద్యపాదంలో రెండో అక్షరం
1) యతి 2) మైత్రి 3) ప్రాస 4) ప్రాసయతి

40. క్రింది వానిలో ద్వంద్వ సమాసం అయ్యేది
1) పంచపాండవులు 2) రవిచంద్రులు
3) పంచలోహాలు 4) త్రిమూర్తులు

(41-45) క్రింది పద్యాన్ని చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి?

ఆపదలందు ధైర్యగుణ,మంచిత సంపదలందు దాల్మియున్ భూప సభాంతరాళమున బుష్కల వాక్చతురత్వ మాజిబా హాపటు శక్తియున్, యశమునందనురక్తియు, విద్యయందు వాంఛా పరివృద్ధియున్ బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

41. పైపద్యంలోని మకుటం
1) సజ్జనాళికిన్ 2) నాలుగవ పాదం
3) సిద్ధగుణంబులు సజ్జనిళికిన్ 4) మకుటం లేదు

42. ఆజి - అనే పదానికి అర్థం
1) సభ 2) యుద్ధం 3) వాక్కు 4) కీర్తి

43. సభాంతరాళము - పదంలో గల సంధి
1) అకారసంధి 2) వృద్ధి సంధి
3) సవర్ణ దీర్ఘసంధి 4) విసర్గ సంధి

44. పై పద్యంలో మహాత్ములకు ఉండే సహజ లక్షణాలతో సూచించనిది 1) ధైర్యం 2) వాగ్ధాటి
3) ధనం కల్గి ఉండడం 4) విద్య నేర్చుకోవాలనే కోరిక

45. పై పద్యంలో 'కీర్తి' అనే అర్థంలో వాడిన పదం
1) తాల్మి 2) ఆజి 3) యశము 4) అనురక్తి

46-50. క్రింధి గద్యం ఆధారంగా దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి?

వర్ణనా ప్రాధాన్యం కలది ప్రబంధం. పద్దెనిమిది రకాల వర్ణనలతో కూడినది ప్రబంధం. కవి ఊహల్లో తప్ప వాస్తవానికి అనుభవంలో లేని వాటిని ప్రబంధ కవులు వర్ణిస్తారు. ప్రబంధాల్లో సాధారణంగా కథ ఏక నాయకాశ్రయంగా ఉంటుంది. ప్రబంధ కావ్యాదిలో కృతిపతి వర్ణన, పూర్వ కవిస్తుతి, కుకవి నింద గల అవతారికలు కన్పిస్తాయి. ప్రబంధ కవుల దృష్టి లౌకిక దృష్టి. ప్రబంధ శబ్దం నన్నె చోడుని కాలం నుండి ప్రచారం ఉంది. ప్రబంధ లక్షణాలన్నీ సమకూర్చుకున్న మొట్టమొదటి ప్రబంధం అల్లసాని పెద్దన రచించిన మను చరిత్రయే. ప్రబంధంలోని కథా వస్తువు ప్రఖ్యాతం కావచ్చు. కేవలం కల్పిత కావచ్చు, మిశ్రమం కావచ్చు, రసం విషయంలో శృంగారానికి ప్రాధాన్యం కనిపిస్తుంది. నాయికా నాయకులే ప్రబంధంలో ప్రధాన పాత్రలు. నన్నెచోడుని కుమారసంభవంలో, ఎర్రన నృసింహ పురాణంలో పినవీరన శృంగార శాకుంతలంలో ప్రబంధ వాసన గుభాళించినా అవి సమగ్ర ప్రబంధములు కావు.

46. ప్రబంధంలో దీనికి ప్రాధాన్యం ఎక్కువ.
1) ఊహ 2) లౌకికం 3) శృంగారం 4) వర్ణన

47. సమగ్ర ప్రబంధములలో చేరేది.
1) కుమారసంభవం 2) మనుచరిత్ర
3) నృసింహ పురాణం 4) శృంగార శాకుంతలం

48. ఏకనాయకాశ్రయం ప్రధానంగా గల ప్రక్రియ
1) పురాణం 2) ప్రబంధం 3) నాటకం 4) కావ్యం

49. ప్రబంధాల్లో ప్రధాన కథకు ముందు కన్పించే వాటిలో చేరనిది.
1) కృతిపతి వర్ణన 2) దైవ ప్రార్థన
3) కుకవినింద 4) ఆశ్వాసాంత గద్య

50. ప్రబంధంలోని ఇతి వృత్తం
1) ప్రఖ్యాతం 2) కల్పితం 3) మిశ్రమం 4) పైవన్నీ

51. శెలిమె రచయిత
1) కాళోజీ నారాయణరావు 2) సి.నారాయణరెడ్డి
3) కె. రుక్నుద్దీన్ 4) ముకురాల రామారెడ్డి

52. ఆమె ముఖము చంద్రబింబము లాగా అందంగా ఉంది - వాక్యంలో ఉపమానం
1) ఆమె ముఖము 2) చంద్రబింబము
3) అందంగా ఉంది 4) చంద్రబింబములాగా

53. జ్ఞాపకం-పదానికి పర్యాయపదం
1) యాది 2) సంగతులు 3) సంజ్ఞ 4) సాలు

54. తీవ్రంగా పోవునది - అను వ్యుత్పత్త్యర్థం సూచించే పదం
1) శ్యేనము 2) కపోతము 3) గ్రద్ధ 4) విహంగం

55. 'విద్యా ప్రణాళిక' అనేది
1) స్థిరమైనది 2) పరిమితమైనది
3) గతిశీలమైనది 4) ద్వంద్వాత్మకమైనది

56. పాఠ్యపుస్తకాల్లో పాఠాల రూపకల్పనలో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అంశాల్లో చేరనిది.
1) మానవహక్కుల పట్ల స్పృహ పెంచేవిగా ఉండాలి.
2) భావ ప్రసార నైపుణ్యాలు వృద్ధి అయ్యేట్లు ఉండాలి.
3) అదనపు అభ్యాసాలే కీలకంగా ఉండాలి.
4) సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం,అభిరుచి పెంచేవిగా ఉండాలి.

57. ప్రాథమిక విద్య పూర్తైన తర్వాత పునశ్చరణ ప్రారంభ పాఠాలు తప్పక ఈ తరగతుల్లో ఉండాలి.
1) 6వ తరగతి 2) 6,7 తరగతుల్లో
3) 7వ తరగతి 4) ఉండరాదు

58. చదివింది బాగా అర్థం చేసుకొని విద్యార్థి ప్రతిస్పందించడం అనేది ఈ సామర్థ్యంలో చేరుతుంది.
1) పరిశీలన 2) భావప్రసార నైపుణ్యం
3) సృజనాత్మకత 4) స్వీయ అవగాహన

59. భాష-పదజాలానికి సంబంధించిన కృత్యాలు ఈ కోవలోకి చేరుతాయి.
1) వైయుక్తిక కృత్యాలు 2) జట్టు కృత్యాలు
3) పూర్తి తరగతి గది కృత్యాలు 4) ప్రాజెక్టు కృత్యాలు

60. క్రింది వానిలో నిర్మాణాత్మక మూల్యాంకనంలో చేరనిది.
1) ప్రాజెక్టు పని 2) లఘు పరీక్ష
3) పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు 4) సృజనాత్మకత



LIVEWORKSHEETS